ENADU
18 JUN 2021
18 JUN 2021

## 19, 20 తేదీల్లో ప్రత్యేక శిబిరాలు

**యానాం:** ఈనెల 19, 20 తేదీల్లో టీకా ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేస్తున్నట్లు పరిపాలనాధికారి అమన్‌శర్మ తెలిపారు. 18 ఏళ్లు దాటిన యానాం ప్రాంతీయులంతా ధ్రువీకరణ పత్రాల్ని చూపించి వ్యాక్సిన్ వేయించుకోవాలన్నారు. గోపాల్‌నగర్‌లో టాక్సీ డ్రైవర్లకు అధికారులు అవగాహన కల్పించారు.

## యానాంలో 100 లోపు క్రియాశీల కేసులు

**యానాం:** కరోనా కేసులతో మూడు నెలలుగా అతలాకుతలమైన యానాంలో క్రియాశీల కేసుల సంఖ్య గురువారం 100 లోపు నమోదైంది. ఆసుపత్రి నుంచి 25 మందిని డిశ్చార్జి చేయడంతో జీజీహెచ్‌లో కొవిడ్ రోగుల సంఖ్య 23కి తగ్గగా, ఇళ్లవద్ద ఉండి చికిత్సపొందేవారి సంఖ్య 65కి పరిమితమైంది. మొత్తం కేసులు 88కి తగ్గాయని ఆరోగ్యశాఖ డీడీ సత్యనారాయణ తెలిపారు. 152 మంది కొవిడ్ పరీక్ష చేయించుకోగా 11 మందికి పాజిటివ్ వచ్చిందన్నారు.

## విద్యారుసుము చెల్లింపునకు దరఖాస్తు చేసుకోవాలి

**యానాం:** యానాంకు చెందిన మాజీ సైనికుల కుటుంబాల్లో నిరుద్యోగులు, ఆదాయ పన్ను చెల్లించనివారు తమ పిల్లల ట్యూషన్ ఫీజులు, పుస్తకాలు, యూనీఫారాలకు చెల్లించిన నగదు తిరిగి ఇచ్చేందుకు దరఖాస్తు చేసుకోవాలని పుదుచ్చేరి సైనిక సంక్షేమవిభాగం డైరెక్టరు తెలిపారు. ఇందుకు సంబంధించిన దరఖాస్తులు యానాం విద్యాశాఖలో జులై ఆఖరు వరకు లభ్యమవుతాయన్నారు. పూర్తిచేసిన దరఖాస్తులను, చెల్లించిన రుసుముకు సంబంధించిన రసీదులను ఆగస్టు 20లోగా పుదుచ్చేరిలోని తమ శాఖకు అందజేయాలన్నారు.